# 11

# పౌలు యొక్క లాభనష్టాల పట్టిక

## (ఫిలిప్పీయులకు 3:4-11)

అనేక వ్యాపారములలో సమయానుసారంగా లాభనష్టాల చిట్టాలను విడుదల చేస్తుంటాయి: లాభనష్టాల చిట్టా అనేది ఒక కంపెని డబ్బును సంపాదించినది లేనిది తెలుపుతుంది. యూదుల రబ్బీలు ఏది ముఖ్యమైనదో ఏది ముఖ్యము కానిదో పోల్చుటకు ఈ రకమైన లెక్కల పరిభాషను ఉపయోగించేవారు. యేసు కూడ ఆయనకు భాగా పరిచయమున్న మాటలలో దీనికి సరిసమానమైన సమీపముగల మాటలను ఉపయోగించాడు: ఒక మనుష్యుడు లోకమంతయు సంపాదించుకొని తన ప్రాణమును పోగొట్టుకొంటే అతనికేమి ప్రయోజనము? (మత్తయి 16:26ఎ). మన పాఠ్యభాగములో, పౌలు తన యొక్క సొంత లాభ నష్టముల ప్రతిపాదనలను చేర్చియున్నాడు.

> అయినను ఏవేవి నాకు లాభకరమైయుండెనో వాటిని క్రీస్తు నిమిత్తము నష్టముగా ఎంచుకొంటిని; నిశ్చయముగా నా ప్రభవైన యేసు క్రీస్తును గూర్చిన అతి శ్రేష్ఠమైన జ్ఞానం నిమిత్తము నష్టముగా ఎంచుకొనుచున్నాను (7, 8 వచనాలు).

TEV తర్జుమా యిలా కలిగియుంది, "కానీ నేను *లాభముగా* ఎంచుకొనిన ఆ విషయాలన్నింటిని నెనిప్పుడు క్రీస్తు కొరకు నష్టముగా లెక్కించితిని" (7 వచనం; నొక్కి చెప్పింది నాది).

మనము ఈ పాఠము చదువుతుండగా పౌలుకు ఏవి అవశ్యమైనవో, ఏవి అనావశ్యకములో మనము చూద్దాము. మనలో ప్రతి ఒక్కరు "నిజంగా నాకు ప్రాముఖ్యమైనదేమిటి?" అని అడుగునట్లుగా సవాలును ఎదుర్కొందుము.

### ఒకని ఆత్మీయ వారసత్వము పై ఆరధారపడుట = నష్టము (3:4, 5ఎ, 7)

3వ అధ్యాయము మొదటి భాగము, యూదా మతమునుండి క్రైస్తవులుగా మారిన, అన్యజనులు ధర్మశాస్త్రమును అనుసరించునట్టుగా సున్నతి కలిగియుండాలని పోరాడిన వీరిని గూర్చి చెప్పుటకు పౌలు తీక్షణమైన విషయాలను కలిగియున్నాడు. ఈ అబద్ధ బోధకులను పౌలు "కుక్కలని," "దుష్టపరిచారకులని" మరియు "అబద్ధ సున్నతి" అని పిలిచాడు (2 వచనం). ఒకవేళ నేను అలా చేసియుంటే "దాని గూర్చి నీకేమి తెలుసు? నీవెప్పుడు యూదుడిగా యుండలేదు కాదా!" అని నేను సవాలు చేయబడియుండొచ్చు. పౌలు దేనిని గూర్చి మాట్లాడుచున్నాడో దానిని గూర్చి తెలుసు కాబట్టి ఆయన దానిని నిరూపించుటకు ముందుకు సాగెను – ఎందుకనగా, ఆయన ఒకప్పుడు యూదుడుగా యుండి ధర్మశాస్త్రాన్ని ఖచ్చితముగా పాటించినవాడైయున్నాడు గనుక.

"... శరీరమును ఆస్పదము చేసుకొనక ... క్రీస్తు యేసునందు అతిశయపడుచున్న మనమే నిజమైన సున్నతి ..." (3 వచనం) అని చెప్పిన తరువాత, కావలయునంటే "నేను

శరీరమును ఆస్పదము చేసికొనవచ్చును" అని చేర్చాడు. "మరి ఎవడైనను శరీరమును ఆస్పదము చేసికొనదలచినయెడల [యూదుల ఆచారమును బోధించు ఉపదేశకులవలె] నేను మరి యెక్కువగా చేసికొనవచ్చును" (4 వచనం). పౌలు ఆయనకు మరియు ధర్మశాస్త్రమును పాటించుట అవసరమని బోధించేవారికిని మధ్య పోలికను ఆహ్వానించెను. దీనికి తరువాత వచ్చు వచనాలు, "పూర్వకాలము మనకు వారసత్వముగా లభించిన విశేషమైన వ్యక్తిగత ఒప్పుకోలుగా" పిలువబడింది.[1]

## గతమును గూర్చిన దృక్పథము

పౌలు మొదట తన యూదా జీవితమును గూర్చి మాట్లాడెను. ఆయన మొదటిగా "తన అర్హతలను, అవి చేతి వ్రేళ్ళమీద లెక్కించగలిగినవైనప్పట్టికి పౌలు వాటియొక్క జాబితాను తెలియజేసాడు."[2] *ఆయన ఈ వివరణతో మొదలుపెట్టాడు. "ఎనిమిదవ దినమున సున్నతి పొందితిని" (5ఎ వచనం).* ఆయన వెంటనే, "నీవు సున్నతి గూర్చి మాట్లాడవలసియున్నదా?" "నేను ఎనిమిదవ దినమున ధర్మశాస్త్రం ఆజ్ఞాపించినట్టు సున్నతి పొందితిని" అని చెప్పాడు.

సున్నతియనేది అబ్రహాము వంశావళికిని మరియు దేవునికి మధ్య నిబంధనకు సూచనగాయున్నది. ధర్మశాస్త్రము ప్రకారము యూదా బాలురు ఎనిమిదవ దినమున సున్నతి పొందవలసినవారైయున్నారు (ఆదికాండము 17:12; లేవియకాండము 12:3; లూకా 1:59; 2:21 చూడు). పౌలు *జన్మతో* యూదుడని చెప్పిన తరువాత ప్రారంభించాడు. అతడు యూదా మతమును పుచ్చుకొనిన అన్యుడుకాడు (proselyte). ఆయన పుట్టుకతో యూదుడై యున్నాడు.

*తరువాత ఆయన "ఇశ్రాయేలీయుల వంశస్థుడని" చెప్పాడు (వచనం 5బి).* "ఇశ్రాయేలు" అనేది యాకోబు రాత్రియంతయు దూతతో పోరాడిన తరువాత అతనికి యియ్యబడిన పేరు (ఆదికాండము 32:28). అది యూదులకు పవిత్రమైన హోదాగా, **ప్రభువుతో** వారి యొక్క ప్రత్యేకమైన సంబంధాన్ని సూచిస్తుంది. కాబట్టి పౌలు తాను యూదుల వంశావళిలో భాగమనే తన అతిశయమును వ్యక్తపరచెను.

పన్నెండు గోత్రములలో తను ఏ గోత్రానికి చెందినవాడో కూడ పౌలుకు తెలియును. ఆయన కాలానికి, చాలా మట్టుకు యూదుల గుర్తుంపులన్ని కనుమరుగైనవి, కాని పౌలుకు తాను *"బెన్యామీను గోత్రమువాడని తెలుసు"* (5సి వచనం). బెన్యామీను గోత్రము పెద్దదైన గోత్రముకాదు (కీర్తనలు 68:27 చూడు; NIV తర్జుమా *"చిన్నదైన బెన్యామీను గోత్రము"* అని కలిగియుంది), కాని అది యూదుల చరిత్రలో తన పత్ర్యేకతను కనబరచుకొంది. ఇశ్రాయేలీయుల మొదటి రాజు బెన్యామీను గోత్రపు వాడే (1 సమూయేలు 9:1, 2, 21; 10:1, 20–25). ఇశ్రాయేలు రాజ్యము విడిపోయినప్పుడు, బెన్యామీను గోత్రమును దావీదు యింటికి నమ్మకమైనదిగా నిలిచినదైయుంది (1 రాజులు 12:21).[3]

*తాను "హెబ్రీయులకు హెబ్రీయుడని" పౌలు సంగ్రహించెను (5డి వచనం).* ఈ పరిభాష పౌలును గూర్చి అనేక విషయాలను తెలుపుతుంది. యిది ఆయన హెబ్రీయులైన తల్లిదండ్రులకు జన్మించాడని సూచిస్తుంది – కానీ యింకా అనేక విషయాలను కూడ తెలుపుతుంది. ఉదాహరణకు, ఆయన కుటుంబములో హెబ్రీ భాష మాట్లాడబడియుండవచ్చుననే విషయం. లేఖనములలో, "హెబ్రీ" అనే పదము యూదులచే మాట్లాడబడే పురాతన భాషగా సూచించ

బడింది (యోహాను 19:13, 17, 20 చూడు). పౌలు హెబ్రీ భాష నేర్చుకున్నాడు మరియు ఆ భాషను మాట్లాడగలడు కూడ (అపొస్తలుల కార్యములు 21:40; 22:2; అరామిక్ అనేది "హెబ్రీనుండి వచ్చిన భాషయైయుంది. పౌలు జీవించిన కాలంలో మాట్లాడబడేది"[4]). ఏదేఏమైనప్పటికి పౌలు మాటలు యింకా అనేక విషయాలను తెలియజేస్తున్నాయి: వారు యెరూషలేమునుండి దూరముగా నివసించినప్పటికి వారి కుటుంబము హెబ్రీ ఆచారములను సంప్రదాయములను పాటిస్తూనే యుండాలని ఆ మాటలు తెలియజేస్తున్నాయి (అపొస్తలుల కార్యములు 21:39; 22:3 చూడు). పాలస్తీనాకు వెలుపలయున్న అనేకమంది యూదులు అన్యజనుల యొక్క ఆచారములను మరియు సంప్రదాయములను పుచ్చుకొన్నప్పటికి, పౌలు కుటుంబము అట్లు చేయలేదు.

పౌలు యొక్క మాటలు ఆయన "నిజమైన యూదుడని" ఋజువు చేయుచున్నాయి. అపొస్తలుడు ఆచార "సంబంధమైన పవిత్రతను" ("ఎనిమిదవ దినమున సున్నతి") మరియు జాతి సంబంధమైన పవిత్రతను (ఇశ్రాయేలు వంశస్థుడు, బెన్యామీను గోత్రపువాడు) మరియు సంకృతి సంబంధమైన పవిత్రతను ("హెబ్రీయులకు హెబ్రీయుడు") కలిగియుండెను.[5]

**ఒక నూతన దృక్పథము**

తాను యొక యూదుడై జీవించిన జీవితము పౌలుకు ముఖ్యమైనదా? 7వ వచనములో ఆయన అది అతనికి "లాభకరమైయుండెను" అని తెలిపాడు. TEV యొక్క పరిభాషను ఉపయోగిస్తే గతకాలములో ఆయన తన వారసత్వమును ఆత్మీయ గణన పుస్తకములో "లాభం" వైపుకు ఉంచుకున్నాడు. ఏదిఏమైనప్పటికి పౌలు రక్షణకొరకు తను యూదుడుగా సాధించిన వాటిని ఆధారము చేసుకొన్నాడా? లేదు, ఆయన కొనసాగిస్తూ *"ఆయన ఏ పని నాకు లాభకరమైయుండెనో వాటిని క్రీస్తు నిమిత్తము నష్టముగా ఎంచుకొంటిని"* అని అన్నాడు.

కొందరు వారు స్వాస్థ్యముగా సాధించిన దానిని ఆధారము చేసికొని రక్షించబడతాము అనే మోసపూరితమైన ఆలోచనలలో చిక్కుకొని యున్నారు: "నా తల్లిదండ్రుల (నా తాతలు) వారి మతములో చాలా భక్తిపరులు" అనే ఆలోచనలలో జీవిస్తూ వారినిబట్టి రక్షించబడుతామని గుడ్డిగా నమ్మి జీవిస్తుంటారు. వారు తమ పూర్వికులు సాధించినది వారియొక్క ఆత్మీయ "ఖాతాలో" "జమా" చేయబడుతుందన్నట్టుగా మాట్లాడుతారు. నామ మాత్రపు "క్రైస్తవ దేశంలో" పుట్టుట కూడ దానికదే వారిని క్రైస్తవులను చేస్తుందని గ్రుడ్డిగా నమ్మేవారిని కూడా నేనెరుగుదును.

నా ఆత్మీయ వారసత్వమునుబట్టి నేను దేవునికి కృతజ్ఞుడనైయున్నాను. నా తాత ముత్తాత జాన్ విట్‌మైర్ జాన్‌సన్ కేంటీ, టక్సాస్ నందు ఒక గొప్ప సువార్తికుడు. మా ముత్తాత జాన్ డాసన్ అర్కన్‌సస్ మరియు యిండియన్ పరిసరప్రాంతాలలో సువార్తికుడు. "బాల్యమునుండి శక్తిగల పరిశుద్ధ" వచనాలను నేర్పిన నా తల్లిదండ్రులను బట్టి దేవునికి కృతజ్ఞతలు (2 తిమోతి 3:15 చూడు). యిటువంటి వారసత్వం నా రక్షణకు అభయము యివ్వగలదా? యివ్వలేదు. ఆలాంటి వారసత్వములో నేను "అతిశయించాలా"? లేదు. "అయితే మన ప్రభువైన యేసుక్రీస్తు సిలువయందు తప్ప మరి దేనియందును అతిశయించుట నాకు దూరమవునుగాక; ..." (గలతీయులకు 6:14ఎ)!

## ఒకడు తాను సాధించిన లక్ష్యాల పై ఆధారపడుట = నష్టం (3:5బి–7)

**ఒక పాత పరిశీలనాంశం**

తన ఆత్మీయ వారసత్వమును తెలియజేసిన తరువాత, పౌలు తాను క్రైస్తవుడుగా కాకముందు తాను సాధించిన ఆత్మీయ లక్ష్యములను లెక్కించుచున్నాడు. ఈ భారము యొక్క జాబితా యిలా మొదలవుతుంది; *"ధర్మశాస్త్రము విషయమై పరిసయ్యుడనై"* (5సి వచనం). పౌలు యూదుల మతములో "బహు నిష్ఠగల తెగలో" సభ్యునిగా ఎంచుకొనబడెను (అపొస్తలుల కార్యములు 26:5). ఆయన సమస్త ప్రజలవలన ఘనతనొందినవాడును ధర్మశాస్త్రోపదేశకుడునైన గమలీయేలను పరసయ్యుని పాదాల వద్ద పెరిగి చదువు నేర్చుకొన్నాడు (అపొస్తలుల కార్యములు 22:3; 5:34). పౌలు తన "పితరుల పారంపర్యాచారమందు" విశేషాసక్తిగలవాడైయుండెను (గలతీయులకు 1:14).

సువార్తలలో పరిసయ్యులను గూర్చిన వర్ణన చాలా వ్యతిరేకార్థకమైనందున పరిసయుడైనందులకు అతిశయించుట అనేది ఊహించుటకు కష్టమైన విషయం. ఏది ఏమైనప్పటికి పరిసయ్యులు యూదులలో చాలా ఎక్కువగా గౌరవింపదగినవారు. వారు ఆత్మలు, దేవదూతలు మరియు పునరుత్థానమును గూర్చి ధర్మశాస్త్రము చెప్పు విషయములను నమ్మేవారు (అపొస్తలుల కార్యములు 23:8). వీరు ధరశాస్త్రము యొక్క ఉద్దేశములను ఖచ్చితముగా అనుసరించుటకై వాదించిరి (మత్తయి 23:23). పౌలు తాను పరిసయ్యుడను అని చెప్పినప్పుడు ఆయన తాను "యూదలకు యూదుడు" అని చెప్పుచున్నాడు.

తరువాత పౌలు *"ఆసక్తి విషయము సంఘమును హింసించువాడనై" అని చెప్పాడు (6ఎ వచనం).* (చూడు అపొస్తలుల కార్యములు 8:1బి, 3; 9:1, 2.) "హింసించు (*diokein*) అనే క్రియాపదము యొక్క మూలపదము 'దేనినైనా పరుగెత్తునట్టుచేయు' 'వెంటతరుము, లేదా పట్టబోవు' అనే భావమును కలిగియుంది. యిది ఒక సైన్యము తమ శత్రువు పారిపోవులాగున వెంటబడి తరుము, లేదా ఒక వేటగాడు తన వేటజంతువును వెంబడించి అది పరుగెత్తులాగున చేసినట్టుగా చిత్రీకరించబడింది."[6] పౌలు ఎందుకు తను పరిసయ్యుడని చెప్పాడో అర్థము చేసుకొనుటలో యిబ్బందియుండియుంటే, ఎందుకు పౌలు యితరులను హింసించుటను ఒక ఆత్మీయ సాధనగా చెప్పుకున్నాడనే దానిని అర్థం చేసుకొనుటలో రెండింతలు యిబ్బంది కలిగియుండవచ్చును. తాను క్రైస్తవులయెడల ప్రవర్తించిన విధానాన్ని బట్టి ఖచ్చితముగా ఏ మాత్రము ఆతిశయించినవాడు కాడు. వేరొక చోట ఆయన యిలా వ్రాసాడు, "ఏలయనగా నేను అపొస్తలులందరిలో తక్కువవాడను, దేవుని సంఘమును హింసించినందున అపొస్తలుడనబడుటకు యోగ్యుడనుకాను" (1 కొరింథీయులకు 15:9). తనను కలతపరిచిన గత జీవితమును గూర్చిన ఆలోచన పౌలు మనస్సులో ఎల్లప్పుడూ ఉండి యుండినది (అపొస్తలుల కార్యములు 22:4, 5; 26:9–11; గలతీయులకు 1:13; 1 తిమోతి 1:13).

పౌలు తాను *యూదుడిగా* సాధించిన వాటిని గూర్చి తెలుపుచున్నాడని గుర్తుంచుకొనండి. తనకున్న ఆసక్తిని గూర్చి యూదులు గొప్పగా చెప్పుకొన్నారు (అపొస్తలు కార్యములు 22:3; రోమీయులకు 10:2). పాత నిబంధన గ్రంథములో, యాజకుడైన ఫీనెహాను తను కలిగియున్న ఆసక్తనిబట్టి అభినందించబడ్డాడు (సంఖ్యాకాండము 25:11–13; KJV చూడు). దేవుని యింటిని గూర్చిన ఆసక్తి మెస్సీయను భక్షించినట్టుగా ప్రవచించబడింది (కీర్తనలు 69:9;

యోహాను 2:17 చూడు). పౌలు యొక్క ఆసక్తి చాలా తీవ్రముగాయుంది. పౌలు యూదా మతము క్రైస్తవ్యంచే భయపెట్టబడుట చూచినప్పుడు ఆయన ప్రమాధకరముగా ఎంచిన భిన్న మతములను నాశనము చేయాలని చూసాడు (అపొస్తలుల కార్యములు 26:9–11). యితర యూదులు తామెంత ఆసక్తిగలవారమో *చెప్పుకొనిరి*, కానీ పౌలు తన ఆసక్తిని *ప్రదర్శించి* చూపాడు.

పౌలు యూదుడుగా సాధించిన ఆత్మీయమైనవాటి జాబితాను యిలా చెప్పి ముగించాడు: *"ధర్మశాస్త్రమువలన నీతివిషయమై అనింద్యుడనై యుంటిని" (6బి వచనం).* "నీతిగా" తర్జుమాచేయబడిన (*dikaiosune* యొక్క రూపం) గ్రీకు పదము యొక్క ప్రాథమిక అర్థము "నీతిగా ఉండు లక్షణము."[7] ధర్మశాస్త్రమునకు సంబంధించి ఈ లక్షణమును గూర్చియైతే, పౌలు, "అనింద్యుడను" అని చెప్పాడు. "ఒక నిమిషం ఆగండి! ధర్మశాస్త్రమును పూర్తిగా నెరవేర్చిన ఏకైక వ్యక్తి యేసు క్రీస్తు అయియుండగా" పౌలు తాను ధర్మశాస్త్రము యొక్క నీతి విషయంలో "అనింద్యుడను" అని చెప్పుట యొక్క అర్థమేమి?

"అనింద్యుడు" అనుదానిని గూర్చి మనము ఫిలిప్పీయులకు 2:15తో సంయుక్తము చేసి చర్చించాము. యిది మనుష్యులకు వర్తింపచేసినప్పుడు "పరిపూర్ణులు," లేదా "పాపము లేని వారని" అర్థము కాదు. పౌలు తన్ను గూర్చి తాను పరిపూర్ణుడని లేదా పాపములేనివాడని ఖచ్చితముగా ఎప్పుడును చెప్పుకొనలేదు (3:12; 1 తిమోతి 1:15 చూడు). "అనింద్యుడు" అనే పదము ఎటువంటి నేరము లేదా నింద మోపబడనదిగా అర్థమిచ్చుచున్నది. పౌలు బాహ్యమైన ధర్మశాస్త్రపు విధులను కూడ తన మనస్సులో కలిగియున్నాడు, యితరులు చూడగలవాటిని. ఆయన తను ఏదైనా యూదా ఆచారాన్ని కానీ, లేదా సంప్రదాయాన్ని కానీ, పాటించకుండా విఫలమయినట్లు ఎవరైనా చూపగలరాయని సవాలు చేసెను. ఆయన ఈ సందర్భములో యితరుల యొక్క మాటలను ఉపయోగించియుండవచ్చు: "బాల్యమునుండి వీటినన్నిటిని అనుసరించుచునేయున్నాననెను" (లూకా 18:21).

యూదుడుగా పౌలు సాధించిన ఫలితాలు ఎదురులేనివి. ఆయన గలతీయులకు ఈ విధంగా వ్రాసాడు, "పూర్వమందు యూద మతస్థుడనైయున్నప్పుడు నేను దేవుని సంఘమును అపరిమితముగా హింసించి నాశనముచేయుచు, నా పితరుల పారంపర్యాచారమందు విశేషాసక్తి గలవాడనై, నా స్వజాతియులలో నా సమాన వయస్కులైన అనేకులకంటె యూదుల మతములో ఆధిక్యతనొందితినని నా నడవడిని గూర్చిన మీరు వింటిరి" (గలతీయులకు 1:13, 14). తన జీవితమును గూర్చిన వివరములు ఆయన ఒక నాయకుడుగా గుర్తించబడి, గౌరవించబడినట్లు సూచించుచున్నవి (అపొస్తలుల కార్యములు 7:58; 8:1ఎ; 9:1, 2; 22:5; 26:10). ఒకవేళ *యూదులు ఒక మాస పత్రికను* ప్రచురించియుంటే పౌలు యొక్క చిత్రపటము మొదటి పేజీ పైన యుంచి "సంవత్సరపు అత్యంత ఆసక్తిగల మనుష్యుడు" అని ముద్రించియుండేది.

## ఒక మార్పుచెందిన పరిశీలనాంశం

ఒకానొక సమయంలో, పౌలు తను యూదుడుగా సాధించిన ఫలితాలను తన యొక్క ఆత్మీయ చిట్కా పుస్తకములో "లాభమువైపు" పెట్టుకొని యుండేవాడు – కాని ఆయన యొక్క దూరదృష్టి మారింది: *"అయినను ఏవేవి నాకు లాభకరములై యుండెనో వాటిని క్రీస్తు*

*నిమిత్తము నష్టముగా ఎంచుకొంటిని" (7 వచనం).* "ఏలయనగా ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలమూలముగా ఏ మనుష్యుడును ఆయన [దేవుని] దృష్టికి నీతిమంతుడని తీర్చబడడు" (రోమీయులకు 3:20ఎ; గలతీయులకు 5:4 చూడు); విమోచన కేవలం క్రీస్తునందు మాత్రమే కనుగొనబడును (రోమీయులకు 3:24); మనము "విశ్వాసముద్వారా క్రీస్తునందు నీతిమంతులముగా" తీర్చబడితిమి (గలతీయులకు 3:24). కాబట్టి పౌలు తన పూర్వపు ఆత్మీయ సాధనములను గూర్చిన దృక్పథాన్ని మార్చుకొన్నాడు: "లాభముకు," బదులు "నష్టమునకు" మార్చుకొనెను.

సాధారణంగా, సాధించిన దానికి ప్రతిఫలమిచ్చు లోకములో జీవిస్తున్నాము. ట్రోఫీలు, మెడల్స్, అవార్డులు, మెరిట్ సర్టిఫికెట్‌లు, డిప్లోమాలు, ఉద్యోగ ప్రయత్నాలు. వీటిలో చాలావరకు వ్యక్తిగతంగా సాధించిన వాటిపైనే ఆధారపడి యివ్వబడేవి. మనము అభినందనను కోరుకుంటాము, కొన్నిసార్లు మత సంబంధమైన విషయానికొస్తే వ్యక్తిగతముగా సాధించినది మనము రక్షించబడ్డామా లేదా నశించిపోయామో అనేది నిర్ణయిస్తుందని ఆలోచించుటకు శోధించబడతాము. రక్షణయనేది "విశ్వాసము వలన మాత్రమే" మరియు "క్రియలవలన" కాదు అని చెప్పుకొనువారు ఈ విధమైన శోధనకు లొంగిపోతారు. బాప్తిస్మము యొక్క అవసరమును గూర్చి చర్చించునప్పుడు, నేను తరుచుగా ఈ ఆక్షేపణను విన్నాను. "మా తాతగారు రక్షించబడలేదని మీరు చెప్పుచున్నారా? ఆయన బాప్తిస్మము పొందలేదు, *కానీ నాకు తెలిసినంతవరకు ఆయన చాలా మంచివాడు!*" అలా ఆక్షేపించువాడు తన పూర్వీకులు మంచివారనే పేరును సాధించడంవల్ల వ్యక్తిగతంగా తాను *సాధించినదానినిబట్టి* రక్షించబడ్డారని సూచించుచున్నారు. కాబట్టి "కేవలం విశ్వాసము వలన మాత్రమే" అనేదానియందే విశ్వసించాలని చెప్పేవారు తమ సొంత బోధకు విరుద్ధమైయున్నారు.

వ్యక్తిగతంగా సాధించినదానికి వ్యతిరేకముగా నేను హెచ్చరించినప్పుడు, నేను, మనము ప్రభువుకొరకు చేయవలసినదంతా చేయకుండాలని చెప్పుచున్నానా? లేదు. ఆత్మీయంగా సాధించునది మంచిది. విమోచనకొరకు వ్యక్తిగతంగా సాధించిన దానియందు ఆధారపడకూడదని మాత్రమే చెప్పుచున్నాను. రక్షణను పొందడానికి ఎవరు చాలినంత మేలైనది చేయలేరు. యేసు, "అటువలె మీరును మీకు ఆజ్ఞాపించబడినవన్నియు చేసిన తరువాత – మేము నిష్ప్రయోజకులమైన దాసులము, మేము చేయవలసినవే చేసియున్నామని చెప్పుడనెను" (లూకా 17:10). యింకాముందుకు ఆలోచించినట్లయితే ఒకడు విమోచనకై తను వ్యక్తిగతంగా సాధించినవాటిపై ఆధారపడడం యేసుక్రీస్తు యొక్క మరణముకు అపకీర్తి. ఒక వ్యక్తి మంచి చేయుటవలన రక్షించబడితే యిద్దరు, ముగ్గురు కూడా రక్షించబడగలరు; కానీ "దేవుడు పక్షపాతి కాడు" (అపొస్తలుల కార్యములు 10:34). ఒకవేళ యిద్దరు ముగ్గురు రక్షించబడగలిగితే? ఓ వందమంది కూడ రక్షించబడగలరు; అటు తరువాత సమస్త మానవాళి కూడ రక్షణపొందవచ్చు – అప్పుడు యేసు క్రీస్తు అంత కఠినమైన విలువైన మరణము పొందవలసిన అవసరము యుండకపోయి యుండవచ్చు. ఎంతటి దైవ దూషణ కరమైన మాట యిది.

ప్రభువు సేవలో మీరు చేయవలసిన దానినంతటిని చేయకుండునట్లు మిమ్మును నేనెన్నడును నిరుత్సాహపరచను. పౌలు యిలా వ్రాసాడు, "కాగా నా ప్రియ సహోదరులారా, మీ ప్రయాసము ప్రభువునందు వ్యర్థముకాదని యెరిగి, స్థిరులును, కదలనివారును, ప్రభువు

కార్యాభివృద్ధియందు ఎప్పటికిని ఆసక్తులునైయుండుడి" (1 కొరింథీయులకు 15:58). మీరు సాధించిన వాటిని బట్టి మీరు దేవుని లెక్కల పుస్తకములో ఋణమువైపు యుంచుచున్నారు అనే ఆలోచన మిమ్ములను *నిరుత్సాహపరచుచున్నది.* దయామయుడు మరియు కృపామయుడైన **ప్రభువు** పై ఆధారపడుట నేర్చుకొనండి!

## క్రీస్తు పై కాక మరేదానిపైనైనా ఆధారపడుట = నష్టము (3:7, 8)

మరల ఒకసారి 7వ వచనము చూడండి: "ఏవేవి నాకు లాభకరములైయుండెనో వాటిని క్రీస్తు నిమిత్తము నష్టముగా ఎంచుకొంటిని." "ఏవేవి" అనేది పౌలు తన ప్రారంభ జీవితములో సాధించినవి లేదా స్వాస్థ్యముగా పొందినవాటన్నిటిని సూచించుచున్నది. "ఉన్నతమైన పర్వతశిఖరమువంటి మానవ మతపరమైన లక్ష్యాలను నిర్మించినవాడై, వాటిని ఒకే విసురుతో నాశనము చేసెను":[8] ఆయన వాటన్నిటిని "క్రీస్తు నిమిత్తము నష్టముగా ఎంచుకొనెను."

"ఎంచుకొంటిని" అనే పదము గ్రీకు యొక్క aorist అనే క్రియా కాలములోయుంది. తప్పనిసరిగా aorist క్రియాకాలము గతములో *ఒకసారి* జరిగిన సంఘటను సూచిస్తుంది. దమస్కులో ప్రభువు తనకు ప్రత్యక్షమైనప్పటినుండి వస్తున్న ప్రతి విధమైన మార్పులను పౌలు తన మనస్సునందు తప్పక కలగియుండవచ్చు (అపొస్తలుల క్యాములు 9:1–19; 22:4–16; 26:9–18). ప్రకాశవంతమైన కాంతి ఆయన కన్నులకు అంధకారము కలుగజేసెను కానీ తన యొక్క జ్ఞానమును ప్రకాశింపజేసెను. ఆయన జీవితం తలక్రిందలైనది! "చీకటి" వెలుగుగా మారింది; "చెడు" మంచిగా మారింది; "తప్పు" సత్యముగా మారింది.

### క్రీస్తు కాక మరేదైనా

తన లాభనష్టాలను బేరిజూ వేసుకొంటు, పౌలు ప్రారంభములో ప్రభువును ఎదుర్కొనుటతోనే ఆపలేదు కాని, ఆయన కొనసాగిస్తూ, *"నిశ్చియముగా నా ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన అతి శ్రేష్ఠమైన జ్ఞానము నిమిత్తమై సమస్తమును నష్టముగా ఎంచుకొనుచున్నాను" (8 వచనం).* ఈ వచనములో, పౌలు వర్తమానకాలంలో కొనసాగుచున్న క్రియను సూచించు గ్రీకు క్రియా పదాన్ని ఉపయోగించాడు, అన్నింటిని నష్టముగా ఎంచుకొనుడి అనేది తను కేవలం మారుమనస్సు పొందిన్పుడు తీసుకున్న నిర్ణయం కాదు, అది ప్రతిరోజు తీసుకుంటున్నటువంటి నిర్ణయం. క్రీస్తుతో పోల్చితే, పౌలుకు ఏదియు విలువైనది కాదు. ప్రభువైన యేసు క్రీస్తును గూర్చిన అతిశేష్ఠమైన జ్ఞానము నిమిత్తము "పౌలు ఏదైనను మరియు సమస్తమును సమర్పించుకొనుటకు సిద్ధమైయున్నాడు."

పౌలు కొనసాగిస్తూ, *"... యేసుక్రీస్తును గూర్చిన అతిశ్రేష్ఠమైన జ్ఞానమును నిమిత్తమై సమస్తమును నష్టముగా ఎంచుకొనుచున్నాను" అని చెప్పెను (వచనం 8బి).* ఆపొస్తలుడు యూదులపై ఆధిపత్యపు స్థితిని కోల్పోయాడు. తన స్వదేశీయులతో కూడ సహవాసములో నిలబడగలిగే మంచి స్థితిని కోల్పోయాడు. ఆయన స్నేహితులు ఆయననుండి తమ ముఖమును మళ్ళించుకొనిరి. ఆయన కుటుంబికులలో అనేకుల యొక్క ప్రేమను కోల్పోయియుండవచ్చు. ఒక్క రాత్రియందే, ఆయన యూదులచే అత్యంత ప్రేమించబడిన స్థితినుండి అత్యంత ద్వేషించబడే స్థితికి పడిపోయాడు. ఆయన తన యొక్క క్షేమకరమైన స్థితిని వదిలిపెట్టి మరియు తుదకు తన ప్రాణం పోగొట్టుకునే స్థితికి చేరుకున్నాడు. ఇవన్నియు ఆయన ప్రభువు

నిమిత్తమై చేయుటకు సిద్ధముగాయున్నాడు.

పౌలు యొక్క తదుపరి మాటలు Judaizerలకు విస్మయము కలిగించేదిగా యుండి యుండవచ్చు. (వారికే కాదు కొంతమంది ప్రారంభ పాఠకులకు కూడా విస్మయము కలిగించేదిగా యుండి యుండవచ్చు.[9]) ఆయన మాట్లాడుచున్నదానియంతటిని గూర్చి, ఆయన, *"క్రీస్తును సంపాందించుకొని ... సమస్తమును నష్టపరుచుకొని వాటిని పెంటతో సమానముగా ఎంచుకొనుచున్నాను" (8సి వచనం)* అని చెప్పాడు. "పెంటగా" *(skubala)* తర్జుమా చేయబడిన గ్రీకు పదము తర్జుమా చేయుటకు చాలా కష్టమైనది. యిది కుక్కలకు వేయు చెత్తగా అర్థమివ్వగలదు, అసహ్యామైన చెత్తకుప్ప, లేదా జంతువుల యొక్క మనుష్యుల యొక్క విసర్జనయని అర్థమివ్వగలదు (KJV చూడు). "మురికి" అనే ఇంగ్లీష్ పదము గ్రీకు పదము యొక్క అర్థాన్ని వ్యక్తపరచడానికి దగ్గరైయుంది. ఎలా తర్జుమా చేయబడింది అనే విషయాన్ని ప్రక్కనబెడితే, యిది అసహ్యామైనది.

పౌలు తన పూర్వపు జీవితాన్ని గుర్తు చేసుకున్నప్పుడు (లేదా క్రీస్తునుండి దూరం చేయునట్లు ఆకర్షించు దేనినైనా), ఆయన దీనిని కేవలం విలువలేనిదిగా మాత్రమే ఎంచుకొనలేదు గాని; దానిని అతనొక బాగముగా ఎంచుకొనెను. వేరొక మాటలలో, ఆయన దానితో విసుగు చెందెను మరియు దానిచే వెనక్కు తరుమబడ్డాడు. నేను వ్యవసాయ సంబంధమైన వాతావరణములో పెరిగియున్నాను కాబట్టి, ఈ క్రింది ఉదాహరణ నా మనస్సుకు తట్టింది: ఒక చిన్న అందమైన బాలిక తన క్రొత్త బూట్లు (shoes) ఎంతో గర్వముగా చూపించుకుంటున్నది. అప్పుడు ఆమె బురదలో అసహ్యామైన పశువుల పేడలో అటుయిటు నడవమని అడిగినట్టయితే ఆమె యొక్క ప్రతిస్పందన ఎలా ఉంటుంది? యేసు వైపు కాక మరేయితర దానిపై మనుష్యుని దృష్టి ఆకర్షిస్తుందో దానిపట్ల కూడ మన వైఖరి అదియే అయియుంది.

### క్రీస్తు తప్ప మరేది కాదు

యేసును అనుసరించుటను గూర్చిన నిర్ణయాన్ని బట్టి పౌలు విచారించాడా? ఒకడు చెత్తాచెదారమును బయటపడవేసి తిరిగి ఆగి యింట్లోకి తెచ్చుకోవాలని వేచి చూచేవాడికంటే ఎక్కువేమి విచారించుటలేదు! పౌలు, "అతడు అమూల్యమైన ఒక ముత్యమును కనుగొని" దానిని పొందడానికి తనకున్న సర్వస్వాన్ని అమ్మివేసిన వర్తకుని పోలియున్నాడు (మత్తయి 13:45, 46). అతను చాలా ఎక్కువ చెల్లించియున్నాడు, కానీ ఒక నిధిని పొందడానికి చెత్తని యిచ్చివేయనివాడెవడు?

పౌలు యొక్క మాటలనుండి మనమేమి ఉపయోగాన్ని పొందగలము? క్రీస్తుకు మీకు మధ్య ఏదైనా వచ్చెనా – ఏదైనప్పటికీ, నీవు దీనినుండి తప్పించుకోవాలి. యిక్కడ ఉన్న విషయాన్ని తప్పుగా అర్థం చేసుకొనే స్థితిని తప్పించడానికి నేను భార్యా బిడ్డలను వదిలిపెట్టాలని చెప్పుట లేదని తప్పక చెప్పవలసినవాడనైయున్నాను. వివాహమనేది జీవితము కొరకు (మత్తయి 19:1-9). ఒక అవిశ్వాసితో జీవించుట కొంచెము మన విశ్వాసాన్ని పంచుకొనే అవకాశాన్ని కలిగియున్నాము (1 పేతురు 3:1, 2 చూడు). ఏదియేమైనప్పటికి, ఈ ప్రాథమికమైన సత్యము ఒక సత్యమును కలిగియుంది: ఏదైన ఒకటి మంచిది కావచ్చు; కానీ అది ప్రభువుకు నీకును మధ్య వచ్చినట్టయితే, దానినుండి విముక్తి పొందండి లేదా తప్పించుకొనండి. అది విలువలేనిది, కాదు, అది నిన్ను రక్షకునితోగల సన్నిహిత సంబంధంనుంచి వేరుపరిస్తే అది

విలువలేనిదానికంటే విలువలేనిది! "ఒకడు తుఫానులో, మునిగి పోతున్న ఓడను రక్షించుటకు ఓడలోని విలువైన సామాగ్రిని నీటిలోనికి త్రోసివేసినట్టు"[10] త్రోసి వేయవలసియుంది.

### క్రీస్తు పై ఆధారపడుట = లాభము (3:9–11)

పౌలు యొక్క లాభ–నష్టాల చిట్టాలో మనము యిప్పటివరకు "నష్టమైనదానిని" గూర్చి ఆలోచించాము. యిప్పుడు "లాభమును" ఆలోచించవలసిన సమయం.

#### క్రీస్తును తెలుసుకొనుట

8వ వచనంలో, "ప్రభువైన యేసు క్రీస్తును గూర్చిన అతి శ్రేష్ఠమైన జ్ఞానము నిమిత్తము సమస్తమును నష్టముగా ఎంచుకొంటిని" అని పౌలు చెప్పాడు. 10వ వచనములో కూడా తిరిగి జ్ఞాపకం చేయబడి వ్యాప్తించియుంది: "అయినను ఆయన పునరుత్థాన బలమును ఎరుగు నిమిత్తము ఆయన శ్రమలో పాలివాడనగుట యెట్టిదో యెరుగు నిమిత్తమును, సమస్తమును నష్టపరచుకొని వాటిని పెంటతో సమానముగా ఎంచుకొనుచున్నాను."

"క్రీస్తు ఎరుగు నిమత్తము" అని పౌలు చెప్పినప్పుడు – అది ప్రాముఖ్యమైనప్పటికీ (రోమీయులకు 10:17). పౌలు క్రీస్తును గూర్చి మరి ఎక్కువ నేర్చుకోవాలనే ఆలోచన కలిగి ఉండ లేదు. "ఎరుగు" అని తర్జుమా చేయబడిన (*ginosko* యొక్క రూపం) పదము – తరచూ సంబంధమును సూచించు పదముగా ఉపయోగించబడింది: "[నూతన నిబంధనలో] *ginosko* తరచూ తెలుసుకొనే వ్యక్తికి మరియు తెలుసుకున్న కర్మతో ఉన్న సంబంధాన్ని సూచిస్తుంది."[11]

క్రీస్తును గూర్చి "ఎరుగుట" అనేది ఆయనను గూర్చి వాక్యములయందు చదువుటలో ప్రారంభమగుచున్నది (యోహాను 20:30, 31). తరువాత, పశ్చాత్తాపము చెందిన విశ్వాసులముగా, మనము "క్రీస్తులో*నికి* బాప్తిస్మము" పొందితిమి (గలతీయులకు 3:27; నొక్కి చెప్పింది నాది). అప్పుడు, మనము ఆయనతో "నడిచినయెడల" (రోమీయులకు 6:4; కొలొస్సయులకు 2:6 చూడు). మరియు ఆయనతో "సహవాసమును" కలిగియున్న యెడల (1 కొరింథీయులకు 1:9; 1 యోహాను 5:20 చూడు), మనము ఆయనను మరి ఎక్కువగా ఎరుగుదుము: ఆయనతో మనకు గల సంబంధము వ్యక్తిగతముగాను మరియు మరీ సన్నిహితముగాను వృద్ధి చెందును. విల్బర్ ఫీల్డ్స్ ఈ అద్భుతమైన "జ్ఞానాన్ని" "విశాలమైన, ఉపయోగకరమైన, ఆనందకరమైన, సంతృప్తికరమైన, గంభీరమైన, ప్రామాణికమైన, ఉన్నతమైన స్వచ్ఛపరచునదైన సహకరించునటువంటి మరియు మార్చునటువంటి జ్ఞానముగా వర్ణించాడు."[12] బహుశ, "ఆయనను సన్నిహితమైన వ్యక్తిగా నమ్మకముతోను మరియు సమర్పణతోను ఎరుగుట ఆయన యిచ్చు రక్షణ లాభమును ఎరుగుటయే."[13]

ఈ జీవితములో మనము క్రీస్తును ఎన్నడును పూర్తిగా "ఎరుగలేము." అందుకే మన పాఠంలో పౌలు తన యొక్క ఆసక్తిని 10 మరియు 11 వచనాలలో మృతులలోనుండి పునరుత్థానము విషయం వైపుకు మళ్ళించాడు. మొదటి యోహాను పత్రిక 3:2 యిలా చెప్పుచున్నది, "ఆయన ప్రత్యక్షమైనప్పుడు ఆయన యున్నట్టుగానే ఆయనను చూతుము ..."

**క్రీస్తునందు ఆగుపడుట**

*పౌలు కేవలం క్రీస్తును "ఎరుగవలనని" అనుకోలేదు కానీ, ఆయనయందు "అగుపడు నిమిత్తము" అని అన్నాడు (9బి వచనం).* ఆయన క్రీస్తును తన "శాశ్వత చిరునామాగా" చేసుకోవాలనుకొన్నాడు. ఆయన "పూర్తిగా క్రీస్తు యొక్క స్వభావములోనికి, పనిలోనికి, సహవాసములోనికి మరియు సన్నిధిలోనికి లీనమై పోవాలని ఆశిస్తున్నాడు."[14]

ఈ లక్ష్యాలన్నింటిని పౌలు తన సొంత ప్రయాసవలన సాధించగలడా? లేదు, సాధించలేడు. ఆయన కొనసాగిస్తూ, *"ధర్మశాస్త్ర మూలమైన నా నీతినికాక క్రీస్తునందలి విశ్వాసమువలననైన నీతి అనగా విశ్వాసమునుబట్టి దేవుడు అనుగ్రహించు నీతిగలవాడనై ఆయనయందు అగపడు నిమిత్తము" (వచనం 9బి).* "నీతి" అనే మాట ఈ వచనములో మొత్తం మూడుసార్లు (ఆంగ్లములో రెండు సార్లు) కనిపిస్తుంది. అది, "దేవుని దృష్టికి సరియైనవాడుగా కనబడుటను" సూచిస్తుంది.

పౌలు "ధర్మశాస్త్ర మూలమైన నీతి" అని మాట్లాడుచున్నప్పుడు, ఆయన మోషే ధర్మశ్త్రామును గూర్చి మాట్లాడుచున్నాడు. ఆయన గలతీయులకు 2:16బిలో చెప్పినట్లు "ధర్మశాస్త్ర సంబంధ క్రియలమూలమున ఏ శరీరియు నీతిమంతులమని తీర్చబడడు గదా." సున్నతియు మరియు ధర్మశాస్త్ర క్రియలును నీతిమంతునిగా తీర్చబోదు, అలాగే తీర్చనూలేవు. ఏదిఏమైనప్పటికి మనము యింకను విశాలమైన అన్వయింపును చూడగలము. ఈ మాటలను మీ మనస్సునందు అండర్‌లైన్‌చేయండి: "నా నీతి కాక."

బైబిల్‌దేవునికి విధేయుడగుట యొక్కప్రాముఖ్యతను గూర్చి బోధిస్తుంది (యోహాను 14:15; 1 యోహాను 5:2, 3 చూడు). కొందరు దానిని "చిన్నవిగా" లేదా "ప్రాముఖ్యముకానివిగా" పరిగణించినప్పటికి (మత్తయి 5:19 చూడు) మనము తప్పక సర్వోన్నతుని యొక్క ఆజ్ఞలకు విధేయులగుటకు తప్పక పాటుపడాలి. దీనిని నేను నా పూర్ణ హృదయముతో నమ్ముచున్నాను, మరియు దీనిని నా పూర్ణ బలముతో ఉపదేశిస్తున్నాను. మనము దేవుని చిత్తమునకు లోబడకుండినట్టయితే మనము రక్షించబడలేదు (మత్తయి 7:21; హెబ్రీయులకు 5:8, 9 చూడు). అదే సమయంలో, ఆజ్ఞలను పాటించుటను గూర్చి నొక్కి చెప్పుటలో ప్రమాదం కలదని నేను గ్రహించాను. అదేమనగా: "మనము మన క్రియలవలన రక్షించబడతాము అనునది మన స్వనీతిని స్థాపించు ప్రయత్నము." మ్యాలన్ వ్రాస్తు యిలా అన్నాడు, "రక్షణయనేది సంపాదించుటవలన వచ్చినది కాదు కానీ ప్రాయశ్చిత్త బలివలన వచ్చింది! యిది సాధించినది కాదుకానీ విధేయత పూర్వకంగా యేసునందు విశ్వాసముంచుటవలన వస్తుంది."[15]

అందుకే పౌలు: "... ధర్మశాస్త్ర మూలమైన నా నీతిని కాక క్రీస్తునందలి *విశ్వాసమువలననైన నీతి* అనగా విశ్వాసమునుబట్టి దేవుడు అనుగ్రహించు నీతిగలవాడనై ఆయనయందు ..." (3:9; నొక్కి చెప్పింది నాది). "విశ్వాసమనునది క్రీస్తును గూర్చిన కొన్ని ప్రతిపాదనలను తెలివిగా సమ్మతించుట కాదు గాని క్రీస్తునందు వ్యక్తిగతమైన నమ్మకముతో కూడిన చర్య మరియు వ్యక్తిగతంగా తన్నుతాను అప్పగించుట, లొంగిపోవుట."[16] యిది సజీవమైన విశ్వాసము, పనిచేయునటువంటి విశ్వాసము, మరియు విధేయతగల విశ్వాసము (యాకోబు 2:26; గలతీయులకు 5:6; హెబ్రీయులకు 11:8 చూడు) – యజమానుని యొక్క చిత్తమునకు సంపూర్ణంగా లొంగిపోవుట. క్రీస్తులోని మన బాప్తిస్మము (ముంచుటవంటిది). ఈ నమ్మకము మరియు విధేయతలలో చేర్చబడియుంది (గలతీయులకు 3:26, 27).

అయినప్పటికి క్రీస్తు మనకొరకు చేసినవాటియందే ఈ విశ్వాసము నిలచియుంటుంది. యిది వ్యక్తిగత అభినందనకు ఎటువంటి తావును యివ్వదు.

ఒక మిషనరీ "విశ్వాసము" అనే ఆంగ్ల పదమును ప్రాంతీయ భాషలో తర్జుమా చేయుటకు పోరాడుచున్నాడు.[17] ఆయన అంగీకరించగల దగ్గర పదమును కనుగొనుటలో, సహాయం అవసరమున్న ఒక వ్యక్తి చేత ఆయన ఒక రోజు ఆటంకపరచబడువరకు విఫలుడైయ్యాడు. ఆ వ్యక్తి "నేను వచ్చి మీ పై మెల్లగా, *పూర్తిగా ఆనుకొందునా?*" అని అడిగాడు. "క్రీస్తులో విశ్వసించటయంటే" ఆయనపై మెల్లగా, పూర్తిగా ఆనుకొనుట – ఆయన పై మాత్రమే ఆనుకొనుట. "మనమాయనయందు" కనబడాలంటే ఆయనను పూర్తిగా "ఎరగాలంటే" ఆయనపై ఆనుకొనుట నేర్చుకొనవలెను.

**ముగింపు**

మన పాఠంలో 10 మరియు 11 వచనాలలో, పౌలు క్రీస్తును గూర్చి *సమస్తము* ఎరుగునట్లును, ఆయన పునరుత్థాన బలమును మరియు ఆయన శ్రమలలో సహానుభవము అగుటను గూర్చి ఎరుగవలెననుకొనుచున్నాడు అని తెలియజేసాడు (10 వచనం). ఈ వచనములను గూర్చి వివరణాత్మకముతో కూడిన ధ్యానమును మనం తదుపరి పాఠములో చదువుకొందాము.

మనకు నిజంగా ప్రాముఖ్యమైనదేమిటి? చాలా స్పష్టముగా పౌలుకు ప్రాముఖ్యమైనదేమిటంటే: యేసు, యేసు మాత్రమే. లాభ నష్టాలను గూర్చియైతే "ప్రభువును" మినహా అపొస్తలుడు సమస్తమును "నష్టముగా" ఎంచుకొన్నాడు. ఆయన యొక్క ఏకైక (లాభము) "సంపాదన" ప్రభువును ఎరుగుటయే. ఒకవేళ మీ హృదయమును పరిశోధించిన తరవాత పౌలు వలె, మీకును మరియు ప్రభువునకు మధ్య ఏదైనా నిలచినట్టయితే క్రీస్తును సంపాదించుకొనులాగున వాటిని "పెంటగా" ఎంచుకొనుడి. మీ జీవితమును నేడే – ఆయనకు లోపరచుడి!

---

సూచనలు

[1]P. Bonnard; quoted in Ralph P. Martin, *The Epistle of Paul to the Philippians*, rev. ed., Tyndale New Testament Commentaries, ed. R. V. G. Tasker (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1987), 144. [2]J. A. Bengel; quoted in Martin, 145. [3]Gerald F. Hawthorne, *Word Biblical Commentary*, vol. 43, *Philippians*, ed. David A. Hubbard and Glenn W. Barker (Waco, Tex.: Word Books, 1983), 132-33. [4]Pat Edwin Harrell, *The Letter of Paul to the Philippians*, The Living Word Commentary series, ed. Everett Ferguson (Austin, Tex.: R. B. Sweet Co., 1969), 117. [5]Ibid. [6]Hawthorne, 134. [7]W. E. Vine, *The Expanded Vine's Expository Dictionary of New Testament Words*, ed. John R. Kohlenberger III (Minneapolis: Bethany House Publishers, 1984), 970. [8]Avon Malone, *Press to the Prize* (Nashville: 20th Century Christian, 1991), 78. [9]Hawthorne, 139. [10]Ibid., 136.

[11]Vine, 628. [12]Wilbur Fields, *Philippians-Colossians-Philemon*, Bible Study Textbook Series (Joplin, Mo.: College Press, 1969), 78. [13]Martin, 151. [14]Fields, 79. [15]Malone, 79. [16]Hawthorne, 141. [17]ఈ ఉదహరణ Alec Motyer, *The Message of Philippians: Jesus Our Joy*, The Bible Speaks Today series, ed. John R. W. Stott (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1984), 159 నుండి తీసుకొనబడింది..